క్లుప్తంగా

తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యం



మాట్లాడుతున్న పీవో ఎస్తేరురాణి

పూసపాటిరేగ: తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరమని భోగాపురం ఐసీడీఎస్ సెక్టార్ పీవో ఎస్తేరురాణి అన్నారు. మండలంలోని సీహెచ్ అగ్రహారంలో తల్లిపాలు వారోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు ఆరోగ్యకరంగా వుండటానికి పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరితో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి

పూసపాటిరేగ: విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని బ్రహ్మకుమారి దేవి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, సూర్యోదయ జూనియర్ కళాశాలలో భారత యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ రూపొందించిన వై20 కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయా కళాశాలల్లో సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం, మానసిక వికాసం, నైతిక విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు లత, సరస్వతితో పాటు సూర్యోదయ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి కుళాయి పనులు ప్రారంభం



కుళాయి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ అనూషరెడ్డి

భోగాపురం: మండలంలోని రామచంద్రపేట గ్రామంలో ఇంటింటికి కుళాయి పనులకు ఎంపీపీ ఉప్పాడ అనూషరెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. సుమారు రూ.28 లక్షల జల జీవన్ మిషన్ నిధులతో ఈ పనులు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, పడాల భానుప్రకాష్, మండల జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి యర్రప్పలనారాయణ, ఏవో దాసరి బంగారయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ హేమంత్‌కుమార్, సెక్రటరీ రమణమ్మ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఓటర్ల సర్వే

భోగాపురం: మండలంలో ఓటర్ల జాబితా పరిశీలన సర్వే ముమ్మరంగా జరుగుతోంది. మండలంలోని ముక్కాం గ్రామంలో తహసీల్దార్ చింతాడ బంగారురాజు, ఆర్‌ఐ కిషోర్ బీఎల్‌వోలతో కలిసి మంగళవారం ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితాలోని వివరాలను పరిశీలించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు జాబితాలో ఉన్న తప్పులను సరి చేస్తున్నారు. కార్యక్రమంలో బీఎల్‌వోలతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కిడ్నీ రోగికి పింఛన్ మంజూరు



పింఛన్ సొమ్ము అందిస్తున్న వైస్‌చైర్మన్ రామారావు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని జరజాపుపేట గ్రామానికి చెందిన నల్లి ఉమాశంకర్ అనే కిడ్నీ రోగికి వైఎస్సార్ పింఛన్ కానుక మంజూరైంది. నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు చేతుల మీదుగా సచివాలయ సిబ్బంది కిడ్నీ రోగికి రూ.10వేలు మొదటి నెల పింఛన్‌ను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో నాగవంశం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిల వాసు, శివ పాల్గొన్నారు.

19వ వార్డులో సీసీ రహదారి ప్రారంభం

నెల్లిమర్ల రూరల్: నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జరజాపుపేట 19వ వార్డు మొయిద వీధిలో సీసీ రహదారిని వైస్ చైర్మన్ సముద్రపు రామారావు మంగళవారం ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.3లక్షలతో సీసీ రహదారిని పూర్తి చేశామని చెప్పారు. కార్యక్రమంలో నేతలు మద్దిల వాసు, నారాయణమూర్తి పాల్గొన్నారు.

ఘనంగా లక్ష కుంకుమార్చన



శ్రీ వైభవలక్ష్మి అమ్మవారి విగ్రహం వద్ద పూజలు

డెంకాడ: మండలంలోని చింతలవలస ఐదవ ఏపీఎస్‌పీ బెటాలియన్ వద్ద ఉన్న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష కుంకుమార్చన పూజలు మంగళవారం ఘనంగా జరిగాయి. అధిక శ్రావణమాస పౌర్ణమి సందర్భంగా శ్రీ వైభవలక్ష్మి అమ్మవారికి పండితుల మంత్రోచ్చారణతో భక్తులు లక్ష కుంకుమార్చన చేశారు. అనంతరం లక్ష్మీనారాయణ హోమం నిర్వహించారు.

ప్రజా నాయకుడు సీఎం జగన్

• శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



49వ డివిజన్‌లోని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తదితరులు



11వ డివిజన్‌లో నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జిలు

విజయనగరం: రాష్ట్ర ప్రజానీకానికి పూర్తి భరోసా నిస్తూ ఆత్మస్థైర్యాన్ని పెంపొందించే ఒకే ఒక్క నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కొనియాడారు. నగరంలోని 49వ డివిజన్ అచంట నగర్ నుండి ప్రారంభమైన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మరల ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. స్థానిక సమస్యలు ఉంటే వెంటనే చెప్పాలని వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు వీధి దీపాల సమస్య ఎదుర్కొంటున్నట్లు తెలియజేయగా... అధికారులకు పిలిచి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డిప్యూటీ మేయర్ ముచ్చు లయ యాదవ్, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, కార్పొరేటర్లు నడిపిల్లి ఆదినారాయణ, పట్టా ఆదిలక్ష్మి, కనుగుల రాజా, పీఏసీఎస్ అధ్యక్షుడు మధు తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని 11వ డివిజన్‌లో..

నగరంలోని 11వ డివిజన్ అంబటి సత్రం నుంచి ప్రారంభమైన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, జోనల్ ఇన్‌చార్జి కోలగట్ల కృష్ణారావు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరిస్తూ ప్రజాస్పందనను అడిగి తెలుసుకున్నారు. జోనల్ ఇన్‌చార్జి గుజ్జల నారాయణరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంపడాపు శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సీఎం జగన్‌మోహన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్సీ పెనుమత్స

సీఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్సీ పెనుమత్స

నెల్లిమర్ల రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు మంగళవారం కలిశారు. విశాఖపట్నంలోని సాలిగ్రామపురంలో ఇనార్బిట్ మాల్ ప్రారంభానికి విచ్చేసిన సీఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

సంక్షిప్తంగా...

భారీ అన్న సమారాధన

విజయనగరం టౌన్: ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రాణాలు త్యాగం చేసిన ఇమామ్ హుస్సేన్, హసాన్‌ల పేరు మీద పట్టణంలోని కోట్లమాదప్ప వీధిలో ఉన్న దరియాఖాన్ బాబా దర్గా ఆవరణలో మంగళవారం జియారత్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కులమతాలకతీతంగా భారీ ఎత్తున అన్నదానం నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడు సిద్దిక్ మహమ్మద్ చిష్టి కమిటీ సభ్యులు షేక్ బహుదూర్, షేక్ నాజర్, షరీఫ్, రహీమ్, కాన్, రెహమ్‌తుల్లా, షరీఫ్ మహ్మద్, మున్నాన్, కసుర్ పాల్గొన్నారు

రాజకీయ పార్టీలు సహకరించాలి

నెల్లిమర్ల రూరల్: కొత్త ఓటర్ల నమోదు, జాబితా సవరణలకు రాజకీయ పార్టీలు సహకరించాలని రిటర్నింగ్ అధికారి నూకరాజు కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. బూత్ వారీగా కొత్త ఓటర్ల నమోదు, మృతి చెందిన, వలస వెళ్లిన, ఇతర సమస్యలున్న వారు... బీఎల్‌వోలకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ శైలజ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నెల్లిమర్ల రూరల్: మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యుడు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద సమస్యల పరిష్కరించాలని కార్మికులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు.

చురుగ్గా ఓటరు నమోదు ప్రక్రియ

నెల్లిమర్ల రూరల్: మండలంలోని జరజాపుపేట గ్రామంలో ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియ చురుకుగా కొనసాగుతోంది. మంగళవారం 19, 20 వార్డుల్లో బీఎల్‌వోలు రాజకీయ పార్టీ నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాలను పరిశీలించారు. నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, నల్లి శివ పాల్గొన్నారు.

పైడిమాంబ దీక్షాపీఠం నూతన కార్యవర్గం

విజయనగరం టౌన్: కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీపైడితల్లి అమ్మవారు దీక్షలకు సంబంధించి శ్రీ పైడిమాంబ దీక్షాపీఠం నూతన కార్యవర్గం ఎంపిక, సర్వసభ్య సమావేశం మంగళవారం అమ్మవారి కల్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.ఎస్.పాత్రో మాట్లాడుతూ ఈ ఏడాది నిర్వహించే అమ్మవారి సిరిమాను జాతర మహోత్సవాల్లో భాగంగా దీక్షలు చేపట్టే భక్తులకు అన్ని ఏర్పాట్లు కల్పించే విధంగా నూతన కార్యవర్గం బాధ్యతలు చేపడుతుందన్నారు. వ్యవస్థాపక అధ్యక్షుడుగా ఆర్.సూర్యపాత్రో, ఉపాధ్యక్షులుగా బి.మహేష్, కె.మహేష్, ఎస్.మహేష్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.అచ్చిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా సిహెచ్.నాని, వి.రామ్‌కుమార్, శివశంకర్, కె.కనకరావులతో పాటూ ఎగ్జిక్యూటివ్ మెంబర్లును ఎంపిక చేశారు.

నిధులను సక్రమంగా రొటేషన్ చేసుకోవాలి : పీడీ

విజయనగరం అర్బన్: వివిధ రూపంలో అందుతున్న రుణాలను పొదుపు సంఘాలు సక్రమంగా రొటేషన్ చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ కల్యాణ్ చక్రవర్తి అన్నారు. డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో మంగళవారం ఆయన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ మేరకు పేర్కొన్నారు. అన్ని మండల సమాఖ్యల్లో నిధులు వినియోగం సక్రమంగా నిర్వహించాలని అప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకుంటాయని అన్నారు.

నాణ్యమైన విద్యతోనే విద్యాభివృద్ధి



మాట్లాడుతున్న కళాశాల డైరెక్టర్ డాక్టర్ శశిభూషణరావు

విజయనగరం అర్బన్: గాజులరేగలోని సీతం ఇంజినీరింగ్ కళాశాల నాణ్యమైన విద్యను అందించి విద్యాభివృద్ధికి దోహదపడిందని ఆ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణరావు అన్నారు. కళాశాల స్థాపించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం స్థానిక కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాక్ గుర్తింపు పొందడం, జేఎన్‌టీయూ జీవీలో శాశ్వత అనుబంధం పొందడం, యూజీసీ ద్వారా 2 (బీ) గుర్తింపు పొందడం వంటి ఉన్నత స్థానాలను అధిగమించిందన్నారు. కళాశాల అందిస్తున్న సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఈసీఈ, కంప్యూటర్ వంటి కోర్సుల్లో ప్రతిభావంతులైన విద్యార్థులను తయారుచేసి ఉద్యోగావకాశాలను సాధించే విధంగా రూపకల్పనలు చేపట్టామని అన్నారు. 10 పరిశోధనలకు పేటెంట్ లభించాయని తెలిపారు. బాలల హక్కుల సంఘం అధ్యక్షుడు కేసలి అప్పారావు, డీన్ రీసెర్చ్ డాక్టర్ నరేంద్ర, ప్రిన్సిపాల్ డాక్టర్ డీవీ రామమూర్తి పాల్గొన్నారు.

ఫెర్రో పరిశ్రమను రక్షించాలి



సదస్సులో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు

విజయనగరం టౌన్: పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించి ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమను రక్షించాలని, కార్మికులకు ఉపాధి కాపాడాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు కోరారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఫెర్రో ఎల్లాయిస్ రాష్ట్ర సదస్సు తీర్మానంపై మంగళవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 36 ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలున్నాయని, వీటిలో ఒక్క విజయనగరంలోనే 21 వరకూ పరిశ్రమలున్నాయన్నారు. వీటిలో ప్రత్యక్షంగా 60వేల మందికి ఉపాధి చూపగా, 6 లక్షల మంది పరోక్షంగా ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ఆగస్టు చివరిలో చలో విజయవాడ, ఆగస్టు 7న కలెక్టరేట్ వద్ద ధర్నాలు చేపడతామన్నారు. రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు టి.సూర్యనారాయణ, గౌరునాయుడు, టివి.రమణ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ కూలర్ వితరణ



ఆలయం ఆవరణలో వాటర్ కూలర్ ఏర్పాటు

విజయనగరం: వినియోగదారులకు సేవలందించడమే కాకుండా సమాజానికి ఉపయోగపడే అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు కరూర్ వైశ్య బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నేరళ్ల రమేష్ తెలిపారు. నగరంలో వేంచేసియున్న కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం ఆవరణలో వాటర్ కూలర్‌ను మంగళవారం ప్రారంభోత్సవం చేశారు. వాసవీ క్లబ్, కరూర్ వైశ్య బ్యాంకు సంయుక్త ఆధ్వర్యంలో వాటర్ కూలర్ ఏర్పాటు చేసినట్లు వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ ఆత్మకూరి సతీష్ తెలియజేశారు. సంఘం అధ్యక్షుడు కందుల సంతోష్, కార్యదర్శి సముద్రాల నాగరాజు, కోశాధికారి ఏవీఎస్ కుమార్, క్యాబినెట్ సెక్రటరీ జగన్మోహనరావు, రీజియన్ చైర్మన్ ఆలవెల్లి శేఖర్, వనిత విజయం కార్యదర్శి స్నేహ, కోశాధికారి నేతి అరుణ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి



కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

విజయనగరం: మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులు అందర్నీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మున్సిపల్ కార్యాలయాల ముట్టడిలో భాగంగా విజయనగరం కార్పొరేషన్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు, కార్మికులు సమస్యల పరిష్కారం కోరుతూ నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎ.జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హామీ మేరకు కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులందరికీ రెగ్యులర్ చేసి మాట తప్పని మడమ తిప్పని నేతగా రుజువు చేసుకోవాలని కోరారు. ధర్నాలో యూనియన్ పట్టణ నాయకులు బి.భాస్కరరావు, జి.కుమారి, జి.రమ, ఈశ్వరమ్మ, కృష్ణ, పైడిరాజు, ధనుంజయ, సురేష్, మోహన్, రామచంద్రరావు, రాఘవ, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధి

• ఎమ్మెల్యే బడ్డుకొండ, నియోజకవర్గ పరిశీలకుడు అంధవరపు



దన్నానపేటలో సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

నెల్లిమర్ల రూరల్: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకుంటూ ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు అంధవరపు సూరిబాబు అన్నారు. మండలంలోని దన్నానపేట, కోరాడపేట గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన మంచిని సంక్షేమ విజయ బావుటా బుక్‌లెట్ల ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ వారి ఖాతాల్లోనూ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాల సాయం అందుతుందన్నారు. అనంతరం కోరాడపేట తారకరామ తీర్థసాగర్ నిర్వాసితులు పునరావాస సమస్యను ఎమ్మెల్యే బడ్డుకొండ దృష్టికి తీసుకువెళ్లారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు చనమల్ల వెంకటరమణ, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, సర్పంచ్ గేదెల రామ చిరంజీవి, ఎంపీటీసీ సభ్యురాలు తర్లాడ జయమ్మ, ఎంపీడీవో గిరిబాల, తహసీల్దార్ శైలజ పాల్గొన్నారు.

ఉజ్వల 'సురక్ష' జగనన్నతోనే సాధ్యం

జగనన్న సురక్ష సకల రంగాలకు ఆమోదనీయయోగ్యమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు హర్షం వ్యక్తం చేశారు. జగనన్న సురక్ష విజయవంతంపై మండలంలోని దన్నానపేట గ్రామంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు అంధవరపు సూరిబాబుతో కలిసి మీడియాతో మంగళవారం మాట్లాడారు. నాలుగు మండలాల్లో 63,868 మందికి 11 రకాల ధ్రువీకరణ పత్రాలు అందించామన్నారు.

ప్రజా శ్రేయస్సే మిన్నగా అభివృద్ధి

• డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల తదితరులు

విజయనగరం: ప్రజా శ్రేయస్సే మిన్నగా విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. నగరంలోని 42వ డివిజన్ పరిధి అయ్యన్నపేట కోమటి చెరువు, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీల వద్ద పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మంగళవారం శంకుస్థాపనలు చేశారు. సుమారు రూ.28 లక్షలతో సీసీ రహదారులు, సీసీ డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌చార్జి డాక్టర్ వీఎస్‌ప్రసాద్, స్థానిక కార్పొరేటర్ పిన్నింటి కళావతి మాట్లాడుతూ తమ డివిజన్‌లో రూ.66 లక్షలతో పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. డిప్యూటీ మేయర్ ముచ్చు లయ యాదవ్, నాయకులు పిన్నింటి సూర్యనారాయణ, శైలాడ సత్యనారాయణ, లంక మహేష్ పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అనూషరెడ్డి

భోగాపురం: క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎంపీపీ ఉప్పాడ అనూషరెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 2వ తేదీ నుంచి నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు సంబంధించి మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన పీడీలు, పంచాయతీ సెక్రటరీలతో మంగళవారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 17 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు చురుకైనా, ఆరోగ్యపరమైన జీవన విధానాన్ని అవలంబించడానికి రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 2వ తేదీ నుంచి ఆడుదాం ఆంధ్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు ప్రభుత్వం క్రీడా కిట్లతో పాటు భోజన సదుపాయాలను సమకూర్చుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, ఎంఈవోలు రమణమూర్తి, బాలిపల్లి చంద్రమౌళి, ఏఓ దాసరి బంగారయ్య, పీడీలు చిన్నారి, నాగన్న, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు స్థానికంగా ఉండాలి : డీసీహెచ్‌ఎస్



వైద్యులతో మాట్లాడుతున్న డీసీహెచ్‌ఎస్ గౌరీశంకర్

భోగాపురం: కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు స్థానికంగా ఉండాలని, రాత్రి విధులు నిర్వహిస్తున్న సమయంలో ఎమర్జెన్సీ విధుల్లో భాగంగా 20 నిమిషాల్లో ఆస్పత్రిలో ఉండేలా చూసుకోవాలని డీసీహెచ్‌ఎస్ గౌరీశంకర్ వైద్యులకు సూచించారు. సుందరపేట సీహెచ్‌సీని ఆయన మంగళవారం పరిశీలించారు. విధులకు హాజరైన వైద్యుల హాజరు పట్టిని పరిశీలించారు. కొందరు వైద్యులు విధులకు వచ్చినప్పటికీ హాజరు వేయకపోవడంపై మండిపడ్డారు. మీ ఇష్టం వచ్చినప్పుడు రావడం, ఇష్టం వచ్చే సమయంలో హాజరు వేయడం జరగకూడదన్నారు. ఇకపై అలా జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. సాధారణ ప్రసవాల శాతం పెంచాలని, ప్రతి ఒక్కరూ ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు రోగులకు వైద్య సేవలు అందించాలన్నారు. వైద్య సిబ్బంది సునీల్, వెంకటేష్, తదితర సిబ్బంది ఉన్నారు.

త్వరితగతిన పీహెచ్‌సీల నిర్మాణం

• కార్పొరేషన్ కమిషనర్ శ్రీరాములనాయుడు



పీహెచ్‌సీల నిర్మాణాలను పరిశీలిస్తున్న కమిషనర్ తదితరులు

విజయనగరం: నగరంలో నిర్మితమవుతున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను విజయనగరం కార్పొరేషన్ కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు ఆదేశించారు. వీటీ అగ్రహారంలో నిర్మాణ దశలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. త్వరలోనే ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఆ సమయాన్నికల్లా పనులన్నీ పూర్తి కావాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు. ఇటీవల కాలంలో గాజులరేగలో ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభించడం జరిగిందన్నారు. త్వరలోనే మరో రెండు ఆరోగ్య కేంద్రాలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. మిగిలిన ఐదు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలను పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేస్తామన్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వీలైనంత తొందరగా ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలను పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ ఈఈ కె.శ్రీనివాసరావు, స్థానిక కార్పొరేటర్ బాలి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ



నిరసనలో పాల్గొన్న న్యాయవాదులు

విజయనగరం లీగల్: విజయవాడ న్యాయవాది విశల్‌రావు హత్యకు నిరసనగా న్యాయవాదులు తమ విధులను మంగళవారం బహిష్కరించారు. అనంతరం కోర్టు బయట నిరసన తెలిపారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చొక్కాపు దామోదర్, సంఘం ప్రతినిధులు ఎఎన్‌వి.అంజనీకుమార్, ఎన్.సుబ్రహ్మణ్యం, ఆర్.రాజేశ్వరి, హరిమోహన్ పాల్గొన్నారు.

మహనీయుల చిత్రపటాల బహూకరణ

విజయనగరం టౌన్: మహాకవి గురజాడ అప్పారావు స్మారక భవనానికి గురజాడ సమకాలీన మహనీయుల 14 చిత్రపటాలను సాహితీవేత్త వెలుగు రామినాయుడు ప్రేరణతో అతని మనవడు వై.శౌర్య మంగళవారం గురజాడ వారసులు ఇందిరకు అందజేశారు. వాటిని గురజాడ భవనంలో సందర్శకులు వీక్షించేలా ఏర్పాటు చేయాలని కోరారు.

పోలీసుల అదుపులో జూదరులు

విజయనగరం క్రైమ్: టూటౌన్ పరిధిలో వేర్వేరు చోట్ల పేకాట ఆడుతూ 11 మంది పోలీసులకు పట్టుబడ్డారు. గుమ్చీ జంక్షన్ వద్ద పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని రూ.19వేల 380 నగదు, పూల్‌బాగ్ జంక్షన్ వద్ద పేకాట ఆడుతున్న ఐదుగురు నుంచి రూ.2500నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ షేక్ శంకర్ తెలిపారు.